# 18న మేడారంలో కేబినేట్ భేటీ

19న మేడారం పనులకు సిఎం ప్రారంభోత్సవాలు

19న రాత్రికి దావోస్ వెళ్లనున్న రేవంత్ 2



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం 14 జనవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

## చైనా మంజా విక్రయాలపై నివేదిక ఇవ్వండి

హైదరాబాద్ సిపిని ఆదేశించిన మానవహక్కుల కమిషన్

**జనవరి 13 (ప్రజా జ్యోతి):** చైనా మంజా విక్రయాలు, వినియోగంపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సీరియస్ అయింది. దీనిపై ఫిబ్రవరి 26లోగా పూర్తి నివేదిక సమర్పించాలని హైదరాబాద్ సీపీ సజ్జనార్‌ను ఆదేశించింది. తెలంగాణాలో బ్యాన్ చేసిన చైనా మాంజా వాడకం వల్ల జరుగుతున్న గాయాలు, మరణాలపై హ్యూమన్ రైట్స్అడ్వకేట్ ఇమ్మానేని రామారావు తెలంగాణ స్టేట్ -2



# కుంభమేళాకు మించి సమ్మక్క-సారలమ్మ జాతర



- రూ.250 కోట్లకుపైగా నిధులతో పనులు
- సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ
- మేడారం జాతర ఏర్పట్లపై మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క

**జనవరి 13 (ప్రజా జ్యోతి):** ఈనెల 28వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు ఈసారి గతంకన్నా రెట్టింపు సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దనసరి అనసూయలు అన్నారు. మేడారం జాతరపై డా. బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో మంత్రులు,అధికారులు పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సబ్యసాచి ఘోష్, అడిషనల్ డీజీలు విజయ్ కుమార్, స్వాతి లక్రా, వివిధ శాఖ కార్యదర్శులు, ములుగు జిల్లా 2



# సిఎం రేవంత్‌పై వ్యాఖ్యలపై నొచ్చుకున్న తలసాని

ఆవేశంతో చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నా

సికింద్రాబాద్‌పై రాజీలేని పోరాటం చేస్తాం

ఈ నెల 17న శాంతి ర్యాలీ చేపడుతున్నట్లు తలసాని ప్రకటన



**జనవరి 13 (ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారడంతో. దీనిపై తలసాని స్పందిస్తూ.. సీఎం రేవంత్ రెడ్డిపై తాను చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటున్నట్లు తెలిపారు. మంగళవారం నాడు తలసాని మాట్లాడుతూ.. 'సికింద్రాబాద్‌ను ముక్కలు ముక్కలుగా చేస్తే ముక్కలుగా చేస్తా' అనే మాటల్లో ఆవేశం తప్ప వేరే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. → 2

# సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ ఆకాశంలో కనువిందు చేస్తున్న రంగురంగుల గాలి పటాలు



-ఇంటర్నేషనల్ కైట్ ఫ్లయర్స్ ఎగురవేసిన భారీ ఆకారపు కైట్లు

-స్వీట్స్ ఫెస్టివల్‌లో సందడి చేస్తున్న సందర్శకులు

-విదేశీ కైట్స్‌తో ఆకట్టుకుంటున్న స్టాల్స్

-పటిష్ట బందోబస్తు మధ్య ప్రశాంతంగా కొనసాగుతున్న కైట్స్ ఫెస్టివల్

**సికింద్రాబాద్/బోయిన్ పల్లి జనవరి 13 (ప్రజాజ్యోతి):** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ వేదికగా నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ కైట్స్ అండ్ స్వీట్స్ ఫెస్టివల్ మంగళవారం వైభవంగా ప్రారంభమైంది. రంగురంగుల గాలి పటాలు, నోరూరించే స్వీట్లతో ఈ ఉత్సవం నగరవాసులను విశేషంగా ఆకట్టుకుంటోంది. తెలంగాణా పర్యాటక శాఖ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ గ్రాండ్ ఈవెంట్‌కు ప్రపంచవ్యాప్తంగా దాదాపు 19 దేశాలకు చెందిన కైట్ ఫ్లయర్స్ హాజరయ్యారు. దేశంలోని వివిధ నగరాల నుంచి సుమారు 50 మంది జాతీయ స్థాయి కైట్ ఫ్లయర్స్ పాల్గొనగా, జంట నగరాలు, పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో యువత సందడి 2

# కుంభమేళాకు మించి సమ్మక్క-సారలమ్మ జాతర

ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, గత 2024 మేడారం జాతరకు కోటిన్నర మంది హాజరుకాగా, ఈసారి 2026 లో జాతరకు దాదాపు గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ. 150 కోట్ల నిధులను మంజూరు చేసి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నందున ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని వివరించారు. సమ్మక్క?సారలమ్మ జాతరను కుంభమేళాకు మించి అద్భుతంగా నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు పిలుపునిచ్చారు. ఈ మహాజాతరను విజయవంతంగా నిర్వహించడం ప్రతి అధికారికి ఒక బాధ్యతగా తీసుకుని, ఏ చిన్న లోపం కూడా లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ జాతరకు రూ.150 కోట్లకుపైగా నిధులు కేటాయించి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఈ నిధులతో మౌలిక వసతులు, భద్రత, రవాణా, పారిశుద్ధ్యం, వైద్య సేవలు వంటి అన్ని విభాగాల్లో సమగ్ర ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. ఏ ఒక్క భక్తుడికి కూడా ఇబ్బంది కలగకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన మంత్రి, జాతరకు వచ్చే భక్తులు సులభంగా గమ్యానికి చేరుకునేలా అన్ని ప్రధాన రహదారులు, అంతర్గత మార్గాల్లో స్పష్టమైన దిశా సూచిక బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు ఎలాంటి అయోమయానికి గురికాకుండా ట్రాఫిక్ నియంత్రణ పటిష్టంగా ఉండాలని, ప్రత్యేక రూట్ మ్యాప్‌లతో పాటు అవసరమైన చోట వన్‌వే వ్యవస్థ అమలు చేయాలని సూచించారు. ఈ జాతరపై క్యాబినెట్ మొత్తం ప్రత్యేక దృష్టి సారించిందని, మంత్రులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని మంత్రి అడ్లూరి తెలిపారు. ఇలాంటి స్థాయి సమిష్టి పర్యవేక్షణ గతంలో ఎప్పుడూ జరగలేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ సహా పలు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా వసతి, పార్కింగ్, రవాణా సౌకర్యాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ విషయంలో వీఐపీలు,సామాన్య భక్తులు అనే తేడా లేకుండా, అందరికీ సమాన సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు.

**రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)**

మాట్లాడుతూ, ఈసారి జాతర ఏర్పాట్లకు రూ. 150 కోట్లతో పాటు గద్దెల పునరుద్ధరణ పనులకు రూ. 101 కోట్లు మొత్తం 251 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేశారని వివరించారు. జాతరకు వచ్చే ప్రతీ భక్తులకు సాఫీగా దర్శనం లభించేలా ప్రాధాన్యత నిస్తున్నట్లు అన్నారు. ఇందుకు గాను ప్రతీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖ కార్యదర్శులు, హెచ్.ఓ.డీ లతో ప్రత్యేకంగా వాట్స్-అప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి జాతర నిర్వహణపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సీతక్క సూచించారు. శానిటేషన్, తాగునీరు, రవాణా, భద్రతాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, ప్రధానంగా టాయిలెట్ లను మరింత పెంచాలని కోరారు. జాతర సందర్భంగా గురు, శుక్ర వారాల్లోనే ప్రతి రోజు కనీసం 40 లక్షల మంది భక్తులు ఉంటారని, ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మేడారం జాతరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2010 నుండి ప్రతీ సంవత్సరం వస్తున్నారని, వచ్చే వందేళ్లకు సరిపడా అభివృద్ధి కార్యక్రమాలకు మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని సీతక్క గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ రావు మాట్లాడుతూ, జాతర నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం పర్యవేక్షిస్తున్నందున అన్ని శాఖల ఉన్నతాధికారులు జాతర పనులకు సకాలంలో పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సాధించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా భక్తులకు చేసిన ఏర్పాట్లు, రవాణా, ఇతర సౌకర్యాలు, భక్తులు పాటించాల్సిన సూచనలపై విస్తృత స్థాయిలో సమాచారాన్ని అందించాలని తెలిపారు. మేడారానికి వచ్చే ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణకుగాను డ్రోన్ లను ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా, జాతర సమాచారాన్ని, నియమ నిబంధనలను తెలియచేసే ప్రత్యేక యాప్ ను/ క్యూ.ఆర్ కోడ్ రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. పార్కింగ్ ఏరియాలలో కూడా ప్రత్యేకంగా వాటర్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. శానిటేషన్, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. ప్రస్తుతం మేడారంలో జరుగుతున్న జాతర ఏర్పాట్లు, పురోగతి తదితర విషయాలను తెలియచేసే నివేదికను ప్రతీ రోజూ తమకు సమర్పించాలని సంబంధిత శాఖల కార్యదర్శులను కోరారు. ఈ సందర్భంగా, మేడారం జాతరకు వివిధ శాఖలు చేస్తున్న ఏర్పాట్లు, చేపట్టిన పనులు, వాటి పురోగతి పై ములుగు జిల్లా కలెక్టర్ దివాకర పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈసారి జాతరకు దాదాపు మూడు కోట్ల మంది హాజరవుతారని అంచనా వేసినట్లు తెలిపారు. తదితర ప్రారంభానికి ముందే దాదాపు 30 శాతం భక్తులు సందర్శిస్తారని అన్నారు. జాతర సమయంలో 60 శాతం నుండి 65 శాతం వరకు, జాతర అనంతరం 5 శాతం భక్తులు మేడారం సందర్శిస్తారని వివరించారు. మేడారం జాతరపై ములుగు జిల్లా యంత్రాంగం రూపొందించిన ప్రత్యేక లోగో, యాప్, వీడియోలను మంత్రులు సీతక్క, లక్ష్మణ్ కుమార్, సి.ఎస్ రామకృష్ణరావులు ఆవిష్కరించారు.బా

## సీఎం రేవంత్‌పై వ్యాఖ్యలపై నొచ్చుకున్న తలసాని

రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్నవారంటే తనకు గౌరవం ఉందని ఆయన తెలిపారు. తమ ప్రాంతాన్ని కాపాడుకోవడం తప్ప వేరే ఉద్దేశం లేదని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలుసుకోవాలని సూచించారు. 220ఏళ్ల చరిత్ర గల సికింద్రాబాద్ ఇమేజ్‌ను దెబ్బతీసే కుట్రలు చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. సికింద్రాబాద్ అస్తిత్వాన్ని కాపాడుకోవడం కోసం పోరాటం చేస్తున్నామని వివరించారు. సికింద్రాబాద్‌ను ప్రత్యేక కార్పొరేషన్‌గా ప్రకటించి తీరాల్సిందేనని మాజీ మంత్రి డిమాండ్ చేశారు. ఈ అంశంపై నిరసనగా ఈ నెల 17న భారీ శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ ర్యాలీ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభమై క్లాక్ టవర్, ప్యాట్నీ, ప్యారడైజ్ మీదుగా ఎంజీ రోడ్‌లోని గాంధీ విగ్రహం వరకు సాగుతుందని వెల్లడించారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి సికింద్రాబాద్ ప్రత్యేక కార్పొరేషన్ ప్రకటన సాధించేందుకు ఈ ర్యాలీ నిర్వహించనున్నట్లు తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు.సికింద్రాబాద్‌ను ముట్టుకోవడం లేదని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారని.. కానీ సికింద్రాబాద్‌లోని పలు పోలీస్ స్టేషన్లు మల్కాజిగిరి జోన్లో కలిపింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు తలసాని. అలాగే సికింద్రాబాద్ పరిధిలోని పలు డివిజన్‌లను మల్కాజిగిరి జోన్ పరిధిలోని బోయిన్ పల్లి సర్కిల్‌లో చేర్చారని ఆరోపించారు. సికింద్రాబాద్ జీహెచ్ఎంసీలోనే ఉందంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన తప్పుడు ప్రకటన ప్రజలను మభ్యపెట్టడానికే అంటూ విమర్శించారు.

## సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ ఆకాశంలో కనువిందు చేస్తున్న రంగురంగుల గాలి పటాలు

చిన్న గాలి పటాల నుంచి భారీ ఆకారపు పటాల వరకు పరేడ్ గ్రౌండ్స్ ఆకాశాన్ని నింపుతున్నాయి. థాయ్‌లాండ్, ఇండోనేషియా, ఆస్ట్రేలియా, నైజీరియా, కెనడా, జపాన్, ఫ్రాన్స్, ఇటలీ, రష్యా, స్విట్జర్లాండ్, మలేషియా తదితర దేశాలకు చెందిన ప్రత్యేక కైట్స్‌తో ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.స్వీట్స్ ఫెస్టివల్‌లో భాగంగా 60 స్టాల్స్ ఏర్పాటు చేయగా, దేశవిదేశాలకు చెందిన సంప్రదాయ, ఆధునిక స్వీట్లు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. సందర్శకుల భద్రత దృష్ట్యా దాదాపు 200 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కైట్స్ అండ్ స్వీట్స్ ఫెస్టివల్ జనవరి 13 నుంచి 15వ తేదీ వరకు, ప్రతిరోజూ ఉదయం 10:00 గంటల నుంచి రాత్రి 9:00 గంటల వరకు కొనసాగనుంది. ఇక హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్స్ హైదరాబాద్ శివార్లలోని మూడు ప్రాంతాల్లో నిర్వహించనున్నారు. పరేడ్ గ్రౌండ్స్‌లో ఉదయం, సాయంత్రం వేళల్లో వీటిని ప్రదర్శించనున్నారు. ఈ కార్యక్రమం జనవరి 16 నుంచి 19వ తేదీ వరకు, ప్రతిరోజూ సాయంత్రం 4:00 గంటల నుంచి రాత్రి 9:00 గంటల వరకు నిర్వహించనున్నారు.

## చైనా మంజా విక్రయాలపై నివేదిక ఇవ్వండి

తెలంగాణలో బ్యాన్ చేసిన చైనా మాంజా వాడకం వల్ల జరుగుతున్న గాయాలు, మరణాలపై హ్యూమన్ రైట్స్ అడ్వకేట్ ఇమ్మానేని రామారావు తెలంగాణ స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్‌లో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 30న దాఖలైన ఈ పిటిషన్‌లో.. చైనా మాంజా పూర్తిగా నిషేధించాలని, విక్రయాలు, ఉపయోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని రామారావు కోరారు. పిటిషన్‌లో పేర్కొన్న వివరాల ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా చైనా మాంజా వల్ల తీవ్రమైన గాయాలు, మరణాలు సంభవిస్తున్నాయి. కీసరలో జశ్వంత్ రెడ్డి అనే ఓ బాలుడు తీవ్ర గాయాలపాలయ్యాడు, షమ్షేర్‌గంజ్‌లో జమీల్ అనే వ్యక్తి మెడచుట్టూ లోతైన కోతపడి సుమారు 22 కుట్లు పడ్డాయి. ఈ మాంజా గాజు లేదా మెటల్ కోటింగ్‌తో తయారవుతుంది. దీనిని పతంగుల పోటీల్లో ఉపయోగిస్తుంటారు. ఇది చాలా ప్రమాదకరమైనది అని పిటిషనర్ విన్నవించారు. చైనా మాంజాపై పూర్తి నిషేధం అమలు చేయాలని.. ఈ-కామర్స్ వెబ్‌సైట్లలో దీని అమ్మకాలపైనా చర్యలు తీసుకోవాలని పిటిషనర్లు కోరుతున్నారు. కాగా.. ఇటీవల హైదరాబాద్ పోలీసులు చైనా మాంజా విక్రయాలపై దాడులు చేసి, రూ.1.24 కోట్ల విలువైన స్టాక్ సీజ్ చేశారు. 143 మందిని అరెస్ట్ చేశారు.

# సంక్రాంతి వేళ పతంగులు ఎగురవేస్తూ జాగ్రత్తలు పాటించాలి

**-- కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్**

**-చిన్నారులకు పతంగులు పంపిణీ జంపన ప్రతాప్**

**బోయిన్ పల్లి, జనవరి 13 (ప్రజా జ్యోతి):** సంక్రాంతి పండగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రజలు పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ సూచించారు. పతంగులు ఎగురవేస్తున్న సమయంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.బోర్డు మూడవ వార్డు ఈద్గ అంబేద్కర్ నగర్, ఖర్కానాలోని మహాకాళి టెంపుల్ బస్తీలో నిర్వహించిన కార్యక్రమంలో మంగళవారం చిన్నారులకు పతంగులను జంపన ప్రతాప్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం చైనా మంజాను పూర్తిగా నిషేధించిందని, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ చైనా మంజాను ఉపయోగించవద్దని స్పష్టం చేశారు.భవనాలపైకి ఎక్కి పతంగులు ఎగురవేసే చిన్నారులను తల్లిదండ్రులు గమనించాలని, విద్యుత్ తీగలపై చిక్కుకున్న పతంగులను తీసే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. భద్రతే ప్రధాన లక్ష్యంగా పండగను ఆనందంగా జరుపుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో దాల్ రాజు, శంకర్, సన్నీ, చంటి, చిన్న రాజు, జమీల్, వివేక్, చింటూ, అష్రఫ్ తదితరులు పాల్గొన్నారు.





## మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలోపేతంపై గడ్డపోతారం మున్సిపాలిటీ నాయకులతో విస్తృత స్థాయి సమావేశం

**కుత్బుల్లాపూర్ జనవరి 13(ప్రజా జ్యోతి)** మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా గడ్డపోతారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం శంభీపూర్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగింది. మాజీ మంత్రి హరీశ్ రావు ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ గడ్డపోతారం మున్సిపల్ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మరియు పటాన్ చెరువు నియోజకవర్గ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ టికెట్లు పూర్తిగా సర్వే ఆధారంగా, గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులకే



ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త పార్టీ నియమాలు, క్రమశిక్షణకు లోబడి పనిచేస్తూ బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని సూచించారు.ఇటీవల పార్టీ గుర్తు లేకుండా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని, అదే స్ఫూర్తితో కారు గుర్తుతో జరిగే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మరింత ఘనమైన ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎక్కువ మంది సర్పంచులు గెలుపొందడం పార్టీ బలాన్ని స్పష్టంగా చూపిస్తోందని ఆయన తెలిపారు.అదే క్రమంలో పార్టీ కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేసి, సమష్టిగా పనిచేస్తూ బీఆర్ఎస్ పార్టీని ఘన విజయం దిశగా నడిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిన్నారం మాజీ జడ్పీటీసీ బాల్ రెడ్డి, గడ్డపోతారం మాజీ సర్పంచ్ ప్రకాష్ చారి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.

## బాచుపల్లి డబుల్ రూమ్‌లో పౌర సరఫరాల పతాకం దుకాణం ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ జనవరి 13(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి డబుల్ రూమ్ ప్రాంతంలో శ్రీహరి ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర జాతీయ పౌర సరఫరాల పతాకం దుకాణాన్ని (3307012) నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతూ, పేద ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన



లక్ష్యమని అన్నారు. ప్రతి అర్హ కుటుంబానికి ఆహార భద్రత కార్డు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని, పేదల అభ్యున్నతే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాల బ్రహ్మచారి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రావు, మైసి శ్రీనివాస్, రాంచందర్ నాయక్, మల్లికార్జున్, ఆది రెడ్డి, రహీమ్ భాయ్, శేఖర్, శ్రీను, డబుల్ బెడ్ రూమ్ వాసులు పాల్గొన్నారు.

## వారాతపూసంతలతో ట్రాఫిక్ అస్తవ్యస్తం -- శబ్ద కాలుష్యంపై చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి

**కుత్బుల్లాపూర్ జనవరి 13(ప్రజా జ్యోతి)** వారాతపూసంత లలో ప్రతివారం వివిధ బస్తీలలో రోడ్లపై విచ్చలవిడిగా కూరగాయలు విక్రయిస్తూ రాకపోకలకు చాలా ఇబ్బంది కలిగిస్తున్నారు ఉదాహరణకు సూరారం గ్రామానికి వెళ్లే రోడ్డు,సూరారం కాలనీ రోడ్డు, సాయిబాబా నగర్, వెళ్లే రోడ్డులో, ప్రతివారం గంటలకొద్ది,ట్రాఫిక్ జామ అవడంతో రాకపోగాలకు చాలా ఇబ్బంది కలుగుచున్నది,కావున వారిని కట్ట డి చేయాలని, ట్రాఫిక్ ఇబ్బంది జరగకుండా చూడాలని మరియు యువకులు బైకులకు



సైలెన్సర్ లేకుండా శబ్ద కాలుష్యంతో వాహనాలు విపరీతమైన స్పీడ్ తో నడుపుచున్నారని ఆశబ్దం వల్ల వృద్ధులు చిన్నపిల్లలు భయపడి ఆసుపత్రుల పాలవుతున్నారని అట్టివారిని,మరియు నెంబర్లు లేని వాహనాలను, సీజ్ చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారని విజ్ఞప్తి చేయడం జరిగింది.

## నూతన డైరీల ఆవిష్కరణ



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి :** ఎల్ బి నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టి యస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ముద్దగోని రామ్మోహన్ గౌడ్ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి రిటైర్డ్ ఆర్టీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులతో కలిసి వెళ్లి బంజారా హిల్స్ లోని మినిస్టర్ క్వార్టర్స్ నందు తెలంగాణా రాష్ట్ర రవాణా శాఖా మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి నూతన సంవత్సరం మరియు సంక్రాతి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా టి యస్ ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన సంవత్సరం 2026 డైరీలను మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.. ఈ సందర్భంలో టి యస్ ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యస్ బుచ్చి రెడ్డి , ఉపాధ్యక్షులు సిహెచ్ యాదగిరి కె ఎన్ రెడ్డి ఏ. సత్యం ఎన్ ఆర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మొయినాబాద్ ఉప సర్పంచ్ సంగం అధ్యక్షులుగా అవిశి పేట ఆంజనేయులు గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నిక



**మొయినాబాద్ జనవరి 13( ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండల పరిధిలోని వివిధ గ్రామాల ఉప సర్పంచ్ లు ఆ దగ్గర సమావేశం ఏర్పాటు చేసుకున్నారు, మంగళవారం ఉదయం ఉప సర్పంచు లు ఏకగ్రీవంగా చిన్న మంగళారం అవిశిపేట ఆంజనేయులు గౌడ్ ఉప సర్పంచ్ లు సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకోవడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాలలో అభివృద్ధిలో ఉప సర్పంచుల కీలక పాత్ర పోషిస్తారని, మనమందరం కలిసి గ్రామం అభివృద్ధి పథంలో నడిపించాలి అని, గ్రామ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు, ఉప్ప సర్పంచ్ ల ఉపాధ్యక్షులుగా టీ జితేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆలూరి రవీందర్, కార్యదర్శులు గోటూరి అనిత, ఆలూరి శ్రీనివాస్, కోశాధికారి మెన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, సోమ నరేష్ యాదవ్, కుమ్మరి రాజు, సలహాదారులు, గౌండ్ల నిరంజన్ గౌడ్, ఉప సర్పంచులు అంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది,

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

## -నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్



నందిగామ, జనవరి 13 (ప్రజాజ్యోతి)

రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలో ప్రజలకు రోడ్డు భద్రత, నియమాల పై అవగాహన కార్యక్రమం స్థానిక స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ నేతృత్వంలో నిర్వహించారు.. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా మంగళవారం నిర్వహించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలు రహదారి భద్రత, సీట్ బెల్ట్లు, హెల్మెట్లు ధరించడం, సిగ్నల్స్ పాటించడం, వేగ పరిమితిని పాటించడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, ఫోన్ వాడకుండా ఉండటం, డ్రైవర్ లు సమయపాలన పాటించాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ఫోన్లను ఉప యోగించొద్దని, ఇతరులతో మాట్లాడకుండా డ్రైవింగ్ చేయాలని ఓవర్టేక్ చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని తెలిపారు... ఈ కార్యక్రమంలో ఎస్సై దేవరాజ్, సిబ్బంది, సర్పంచ్ కొమ్ము కృష్ణ, ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, వార్డు మెంబర్లు, ప్రవీణ్, సురేష్, బొమ్మగల నరసింహ, లత శివకుమార్, మమత సురేష్, అగ్గి ప్రసాద్, ధార సురేష్, నాయకులు ఈట గణేష్ ,జిల్లెల బాల్ రెడ్డి,కృష్ణ గౌడ్, సుమన్,చెన్నగల అశోక్, శ్రావణ్, జంగయ్య గౌడ్,అశోక్, పెంటయ్య, రహమత్ అలీ నందిగామ గ్రామస్తులు పాల్గొన్నారు.

# చిన్న వయసులోనే 49 వ సారీ రక్తదానం చేసిన ముదిగొండ ప్రభాకర్ యాదవ్

### నాకు ఏలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా ఉంటే ప్రాణం ఉన్నంతవరకు సేవ కార్యక్రమం చేస్తా

మొయినాబాద్ జనవరి 13 (ప్రజా జ్యోతి)



మహేశ్వరం మండలం కి చెందిన భరతమ్మ హైటెక్ సిటీ మెడికవర్ ఆస్పత్రిలో సర్జరీ కి ఓ పాజిటివ్ రక్తం అవసరం ఉండడంతో, మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామానికి చెందిన ముదిగొండ ప్రభాకర్ యాదవ్, మంగళవారం ఉదయం రక్తదానం చేశాడు, ఈ సందర్భంగా ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ... నాకు ఈ అవకాశం ఇచ్చిన భరతమ్మకు ధన్యవాదాలు, నేను చేసే ఈ చిన్న పార్టీ ఇహ కార్యక్రమానికి నాకు సహకరిస్తున్న పెద్దలు ,యువతకి ప్రతి ఒక్కరికి పేరుపేరునా నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, నేను చేసే సేవకు ఇప్పటివరకు ఇలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా భగవంతుని ఆశీర్వాదం నాపై ఉంచి ఎల్లప్పుడూ నాకు తోడుగా ఉంటున్న ఆ భగవంతునికి పాదాభివందనం, నాకు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా ఉంటే నా జీవితంలో ప్రాణం ఉన్నంతకాలం యొక్క రక్త దాన సేవా కొనసాగిస్తానని ముదిగొండ ప్రభాకర్ యాదవ్ తెలియజేశారు,

# ఫిజిక్స్ కెమిస్ట్రీ టీచర్ శ్రీనివాస్ రెడ్డికి అరుదైన గౌరవం

-ప్రశంసా పత్రం అందజేసిన స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ నవీన్ నికోలస్

-సెలవులు తీసుకోకుండా విధులు నిర్వర్తించిన శ్రీనివాస్ రెడ్డి

యాచారం, జనవరి 13 (ప్రజాజ్యోతి):

నందివనపర్తి జడ్పీ హైస్కూల్ కు చెందిన భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు పోచారం శ్రీనివాస్ రెడ్డికి అరుదైన గౌరవం లభించింది. విధుల్లో సెలవులు తీసుకోకుండా విధులు నిర్వర్తించినందుకు నిబద్ధత చాటుకున్న ఆయనకు ఈ ఘనత దక్కింది. 2025 సంవత్సరానికి గాను శ్రీనివాస్ రెడ్డి ఏ ఒక్కరోజు కూడా సెలవు



తీసుకోకుండా క్రమం తప్పకుండా పాఠశాల విధులు నిర్వర్తించినందుకుగాను డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ నవీన్ నికోలస్ చేతుల మీదుగా శ్రీనివాస్ రెడ్డికి ప్రశంసా పత్రం అందజేశారు. అనంతరం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, పిఆర్టియు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా ఆయనను ఘనంగా సన్మానించారు. తన విధి నిర్వహణను గుర్తించి ప్రశంసా పత్రం అందజేయడం గౌరవంగా ఉందని విధి నిర్వహణలో ప్రశంసా పత్రం మరింత బాధ్యతను పెంచిందని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రశంసా పత్రం అందుకోవడం సంతోషంగా భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్య శ్రీను నాయక్, సీనియర్ ఉపాధ్యాయులు సరళమ్మ, సుదర్శన్, సుధాకర్, జనార్ధన చారి, కామిశెట్టి వెంకటయ్య, పరమేష్, సురేష్, నరసింహ చారి, వివిధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మొయినాబాద్ మల్లికార్జున స్వామి బోనలు పాల్గొన్న పోతురాజు

-ఒగ్గు కళాకారుడు ఇంద్రపాటి శేఖర్ యాదవ్ మృతి

-మృతిని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

-తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం మృతిని కుటుంబానికి చేయూత అందించాలి

మొయినాబాద్ జనవరి 13(ప్రజా జ్యోతి)

మొయినాబాద్ మండల కేంద్రంలో శ్రీ మల్లికార్జున స్వామి కార్యక్రమంలో ఒగ్గు కళాకారుడు ఇంద్రపాటి శేఖర్ యాదవ్. శ్రీరామ్ నగర్ గ్రామ నివాసి కురుమ





పోతురాజు విన్యాసంతో నిన్న జరిగిన కార్యక్రమంలో పాల్గొని చివరిగా ప్రాణాలు . కోల్పోవడం జరిగింది కాబట్టి తక్షణం తెలంగాణ రాష్ట్ర యొక్క ఒగ్గు కళాకారులు మరియు ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు మరియు అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు క్యామ మల్లేశా గారికి కూడా ఆదుకోవాలని విజ్ఞప్తి ఒగ్గు కళాకారులు ఇంద్రపాటి శేఖర్ వారి ఇద్దరి చిన్నారులు ఉన్నారు ఐదు సంవత్సరాల చిన్న పాప మూడు సంవత్సరాల చిన్నబాబు ఉన్నారు కాబట్టి వారి కుటుంబం ఆర్థిక పరిస్థితిలో ఆ పిల్లలను వాళ్ళ బావలు బావమరుదులు ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు,

# రైల్వే అండర్ బ్రిడ్జి వైడనింగ్ పనులకు శంకుస్థాపన చేస్తున్న

## -ఎంపీ ఈటెల రాజేందర్,ఎమ్మెల్యే మర్రి

బోయిన్ పల్లి, జనవరి 13 (ప్రజాజ్యోతి):

మచ్చ బొల్లారం పరిధిలోని జనప్రియ అపార్ట్మెంట్స్ సమీపంలో చేపట్టనున్న రైల్వే అండర్ బ్రిడ్జి వైడనింగ్ పనులకు మంగళవారం ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ నిధులు రూ. 6.6 కోట్లతో చేపట్టనున్న ఈ అభివృద్ధి పనులకు ఈటెల రాజేందర్, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు, తమ శు భహస్తములమీదుగా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, రైల్వే అండర్ బ్రిడ్జి వైడనింగ్ పూర్తయితే ఈ ప్రాంత ప్రజలకు



రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, నిత్యం ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి



రాజశేఖరరెడ్డి,మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చింతల మాణిక్య రెడ్డి, కేశవ రెడ్డి, బీజేపీ నాయకులు సూర్య, వేణుగోపాల్, వినయ్,మల్లికార్జున గౌడ్, అజయ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, కార్తిక, తదితరులు పాల్గొన్నారు. ప్రాంత అభివృద్ధికి ఈ ప్రాజెక్టు కీలక మైలురాయిగా నిలవనుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తా

- సామ విఠల్ రెడ్డి

- సామ విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో డిపిఎల్ సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్

చేవెళ్ల జనవరి 13 (ప్రజా జ్యోతి):

గ్రామీణ క్రీడాకారులకు తన వంతు ప్రోత్సాహం అందిస్తానని దేవుని ఎర్రవల్లి గ్రామానికి చెందిన సామ విఠల్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దేవుని ఎర్రవల్లి వార్డులో రెండు రోజులుగా నిర్వహిస్తున్న డిపిఎల్ సీజన్ 3 క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది. మంగళవారం టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు టోర్నమెంట్ నిర్వాహకులు సామ విఠల్ రెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు యువతకు ఉత్సాహాన్ని నింపుతాయి అన్నారు. శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసాన్ని క్రీడలు పెంపొందిస్తాయన్నారు. గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను గుర్తించడానికి యువత కోసం ఇలాంటి టోర్నమెంట్లు మరెన్నో నిర్వహించడానికి ఎల్లప్పుడు ముందుంటానన్నారు. గ్రామీణ క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, డాక్టర్ వైభవ్ రెడ్డి రాందాస్ సత్యనారాయణ మాణిక్య రెడ్డి రంగారెడ్డి వీర శ్రీనివాస్ కరికె సత్యనారాయణ ఈశ్వర్ బూత్ అధ్యక్షులు రామకృష్ణ ఉపాధ్యక్షులు కరికె రవి పత్తి సత్యనారాయణ చీర శ్రీనివాస్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# వీధి కుక్కల నియంత్రణకు వెంటనే చర్యలు తీసుకోవాలి

**-ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని సహారా ఎస్టేట్స్ కాలనీలిమరియు లెక్చరర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని వీరన్నగుట్ట కాలనీ నివాసుల కోరిక మేరకు అట్టి కాలనీలలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పర్యటించారు ఈ సందర్భంగా ఇటీవల వీధి కుక్కలతో కాలనీలలో చిన్నారిని తీవ్రంగా కరచిన నేపథ్యంలో దానికి సంబంధించిన వెటర్నరీ అధికారులను అట్టి సమావేశానికి పిలవడం జరిగింది. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, రాబోయే పదిహేను రోజుల్లో సహారా మరియు వీరన్నగుట్ట పరిసర ప్రాంతాల్లో రోడ్డు మీద తిరిగే వీధి కుక్కలను పట్టుకొని సంతాన ఉత్పత్తి కాకుండా చేయాలని ఆదేశించారు. అలాగే కాలనీ వాసులను ఇంట్లో మిగిలిన ఆహారం తదితర వస్తువులు తమ తమ కాలనీల నందు ఎక్కడపడితే అక్కడ పడేయకుండా చెత్త బండిలో వేయాలని అన్నారు ప్రస్తుతం ఫతుల్లగూడ జంతు కేంద్రం నందు దాదాపు 650 కుక్కలకు ప్రతిరోజు భోజనం పెడుతూ సంరక్షణ చేయడం



జరుగుతుందని అన్నారు. అలాగే ఆపరేషన్ చేసిన కుక్కలను దూర అడవుల్లో వదలాలని అధికారులను కోరడం జరిగింది. అనంతరం ఎల్.బి.నగర్ వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జంతు సంరక్షణ చట్టం ప్రకారం ఎక్కడ కుక్కలను పట్టుకుంటామో మళ్ళీ తిరిగి ఆపరేషన్ చేసి అక్కడే వదలాలని చట్టం ఉందని అన్నారు. దూర ప్రాంతాల్లో వదిలే హక్కు లేదని అన్నారు. అలాగే వెటర్నరీ సిబ్బందిని పెంచి కుక్కలను పట్టుకొని వాటికి రేబిస్ రాకుండా ఇంజెక్షన్ చేస్తామని తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో కుక్కకాటు బారిన ఏ ఒక్కరు పడకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. దానికి కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ



కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, హయత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, సీనియర్ మహిళా నాయకురాలు సింగిరెడ్డి మల్లీశ్వరి రెడ్డి, కోసనం ధనలక్ష్మి, సీనియర్ నాయకులు రుద్ర యాదగిరి, విజయ్ భాస్కర్ రెడ్డి, చంద్రారెడ్డి, అనిల్ కుమార్, కెకెఎల్ గౌడ్, వెంకన్న, పారంద నర్సింగ్, సురేష్, కాలనీవాసులు జానీ, పార్థ సారథి, ప్రభాకర్, ఓబి సింగ్, నాగభూషణం, సుదర్శన్ రెడ్డి, నర్సింహాయాదవ్, శ్రీనివాస్, ఎల్లస్వామి, రవి, కృష్ణ, సత్తయ్య, వెంకట్ రావు మరియు పలు సర్కిల్ల వెటర్నరీ అధికారులు రవిచంద్ర, యాదగిరి, అగ్నివేశ్ మరియు చుట్టుపక్కల కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ

**-సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న**

**-మాజీ కార్పొరేటర్ దేప సురేఖ భాస్కర్ రెడ్డి**

**మహేశ్వరం, జనవరి 13,(ప్రజా జ్యోతి)**

సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పండుగ అని మాజీ కార్పొరేటర్ దేప సురేఖ భాస్కర్ రెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం, రామకృష్ణాపురం డివిజన్ పరిధిలోని వాసవి కాలనీలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. రాష్ట్ర నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి వేడుకలలో రామకృష్ణాపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దేప సురేఖ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాలనీ వాసులతో కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు పంచుకున్నారు. ఈ సందర్భంగా దేప సురేఖ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన



సంక్రాంతి పండుగను అందరూ కలిసికట్టుగా జరుపుకోవడం సంతోషదాయకమని అన్నారు. కాలనీలలో ఇలాంటి కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.సంక్రాంతిని 'కోతల పండుగ' అని కూడా పిలుస్తారు. చేతికి వచ్చిన పంటను చూసి మురిసిపోతూ, ఆ ఆనందాన్ని ప్రకృతితో పంచుకుంటారు. రైతులు తమ శ్రమ ఫలించినందుకు కృతజ్ఞతగా సూర్యభగవానుడికి నైవేద్యాలు సమర్పిస్తారు. ఇంటి ముందు రంగురంగుల ముగ్గులు వేసి, వాటి మధ్యలో ఆవు పేడతో చేసిన గొబ్బెమ్మలను ఉంచి పూలతో అలంకరిస్తారు. ఇది లక్ష్మీ



దేవికి ఆహ్వానం పలుకుతుందని నమ్మకం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాసవి కాలనీ ప్రెసిడెంట్, చంద్రశేఖర్ , టి ఎన్ జి ఓ ఎస్ ప్రెసిడెంట్ చిలక నరసింహారెడ్డి, తోట శ్రీనివాస్, రామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్నా గణేష్ నేత ఏఎంసీ డైరెక్టర్ బండి మధుసూదన్ రావు ఐతరాజు అంజయ్య, ప్రెసిడెంట్ సెక్రటరీలు, వంశీ, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, నరసింహారెడ్డి, రామారావు , సంజీవరెడ్డి, గట్ల రవీంద్ర,మధు, తలాటి రమేష్ నేత, ముప్పిడి లింగా స్వామి గౌడ్, రామకృష్ణ గౌడ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

**-మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**

**శామీర్ పేట,జనవరి 13 (ప్రజాజ్యోతి)**

గౌడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మేడ్చల్ మల్కాజిగిరి నూతన సంవత్సర క్యాలెండర్ ను బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడుతూ బీసీల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలుపుతూ రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు తాళ్ళ ఆనంద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్, కోశాధికారి బుడంపల్లి నిరంత్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు కాసుల మహేష్ గౌడ్, గోపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తిని వినయ్



కుమార్ గౌడ్, రామకృష్ణ, ఎల్గాని వెంకటేష్ గౌడ్, బత్తుల గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మర్రి చెన్నారెడ్డి సేవలు మరువలేనివి

**-సమాధి వద్ద నివాళులర్పించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**



**తాండూరు జనవరి 13( ప్రజా జ్యోతి):**

డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం రోజు హైదారాబాద్ లోని ఇందిరా పార్క్ వద్దగల ఆయన సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళు లర్పించారు.మంగళవారం జరిగిన మర్రి చెన్నారెడ్డి జయంతి వేడుకలలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రానికి రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా డాక్టర్ మర్రి చెన్నారెడ్డి చేసిన సేవలు మరువలేనివని చెప్పారు. 1962 నుండి 1967 వరకు తాండూరు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారని గుర్తు చేశారు.మర్రి చెన్నా రెడ్డి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన స్థానానికి తాను ఎమ్మెల్యేగా ఉండడం అదృష్టంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు అభిమానులు ఉన్నారు.

# దుర్గం చెరువు గ్రామంలో డీసీఎల్ సీజన్-1 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం.




**మోమిన్ పేట జనవరి 13 (ప్రజా జ్యోతి)**



మోమిన్ పేట మండల పరిధి లోని దుర్గం చెరువు గ్రామం లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని డీసీఎల్ సీజన్-1 క్రికెట్ టోర్నమెంట్‌ను గ్రామ సర్పంచ్ లావణ్య మోహన్ మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ యువతను క్రీడల వైపు ప్రోత్సహించ చడంతో పాటు ఐక్యతను పెంపొందించాలనే లక్ష్యంతో ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు, గ్రామీణ క్రీడలు యువతలో క్రమశిక్షణ,ఆరోగ్యం, స్నేహభావాన్ని పెంపొంది స్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా కార్యక్రమాలు నిర్వహించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, కొండకల్ మల్లయ్య, హరీ శంకర్, వేమారెడ్డి, మాజీ డైరెక్టర్ పల్లె ఆనందం, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సిహెచ్ కృష్ణ మురళి గౌడ్ శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ గౌడ్, కుమార్, బాలయ్య, గ్రామ పెద్దలు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ విడుదల చేసిన మున్సిపల్ కమిషనర్ యాదగిరి



**తాండూరు జనవరి 13 (ప్రజా జ్యోతి :**

రానున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం తాండూరు మున్సిపల్ పరిధిలో గల 36వార్డులకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమాలను అనుసరించి తాండూర్ పురపాలక సంఘంలోని 36 వార్డ్ లకు గాను 117పోలింగ్ కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో సుమారు 750 మంది ఓటర్లు ఉండేలాగున ఏర్పాటు చేశామని చెప్పారు. తదుపరి ఎన్నికల ఆదేశాల మేరకు ప్రణాళిక ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## మస్తానా కేఫ్ ఎక్స్ రోడ్ వద్ద 'అరైవ్ అలైవ్ల రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం







**బోయిన్ పల్లి, జనవరి 13.(ప్రజా జ్యోతి):**

బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగళవారం మస్తానా కేఫ్ ఎక్స్ రోడ్ వద్ద రోడ్డు భద్రత పై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో 'అరైవ్ అలైవ్ల రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని బోయిన్ పల్లి సిఐ ఎన్. తిరుపతి రాజు ఆధ్వర్యంలో, ఎస్ఐలు పోలీస్ స్టేషన్ సిబ్బంది కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, వేగ నియంత్రణ పాటించాలని సూచించారు.అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత పట్ల బాధ్యతగా వ్యవహరించాలని పోలీసులు సూచించారు.ఈ అవగాహన కార్యక్రమానికి వాహనదారులు, స్థానికులు మంచి స్పందన లభించిందని సిఐ తెలిపారు.

## దిర్సంపల్లి తండాలో క్రికెట్ టోర్నమెంట్ సీజన్-1 ను ప్రారంభించిన పాత్లావత్ గట్యా నాయక్

**పరిగి, జనవరి 13 (ప్రజాజ్యోతి):**




దోమ మండలం దిర్సంపల్లి తండాలో క్రికెట్ టోర్నమెంట్ సీజన్-1ను బీఎంపీ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్యా నాయక్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణిస్తూ ఉల్లాసంగా ముందుకు సాగాలని కోరారు. టోర్నమెంట్‌కు పోలీస్ కానిస్టేబుల్ అంగోత్ రాజు నాయక్ టీషర్ట్‌లను డొనేట్ చేయగా, విజేతలకు ప్రథమ బహుమతి రూ.10,000/- అలాగే ద్వితీయ బహుమతి రూ.5,000/- బహుమతులను విజేతలకు బీఎంపీ పార్టీ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్యా నాయక్ అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి కేతావత్ రవీందర్ నాయక్, బీఎంపీ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నేనావత్ హరి నాయక్, దిర్సంపల్లి తండా ఉప సర్పంచ్ సొమ్లా నాయక్, మాజీ ఉప సర్పంచ్ మోతిలాల్, యువజన సంఘం నాయకులు తుల్సిరామ, దేవేందర్, మోతిలాల్, లక్ష్మణ్ నాయక్, జీవీఎస్ దోమ మండల అధ్యక్షులు నేనావత్ సునీల్, గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి సంతోష్ నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ దోమ మండల కార్యదర్శి మూడవత్ రవీందర్, దేవా నాయక్, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలతోనే ప్రమాదాల నియంత్రణ

- సిఐ నందీశ్వర్ రెడ్డి
- రోడ్డు భద్రతా నియమాలపై గ్రామాలలో ప్రతిజ్ఞ
- 'అలైవ్, అరైవ్ రోడ్డు భద్రతపై గ్రామాల్లో అవగాహన

**యాచారం, జనవరి 13 (ప్రజాజ్యోతి):**

సురక్షిత రోడ్డు భద్రత నియమాలు పాటించడం వల్లే ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకుంటారని సిఐ నందీశ్వర్ రెడ్డి చెప్పారు. మంగళవారం సిఐ ఆధ్వర్యంలో అలైవ్, అరైవ్ "సురక్షిత ప్రయాణం - క్షేమంగా చేరుకోండి" అన్న రోడ్డు భద్రత నియమాల పై మండలంలోని అన్ని గ్రామాల్లో రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడారు. రోడ్డు



భద్రతా నియమాలపై వాహనాదారులంతా బాధ్యతాయుతంగా వ్యవహరించి తమ ప్రయాణంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. వేగం కన్నా ప్రాణం మిన్న అని ప్రయాణ సమయంలో వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించడంతో ప్రమాదాలు నియంత్రించవచ్చని చెప్పారు. ప్రధానంగా మద్యం సేవించి వాహనాల నడపొద్దని రోడ్డు ప్రమాదాలకు మద్యం సేవించి వాహనాల నడపడమే కారణంగా మారుతున్నా యన్నారు. హెల్మెట్‌లు, సీటు బెల్టులు ధరించడం భారం కాదని మరింత



భద్రత అని చెప్పారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన పుడు భయపడకుండా బాధితులను తక్షణ మే సమీప ఆసుపత్రికి తరలించి ప్రాణ దాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం వాహనదారులచే, ప్రజలచే రోడ్డు భద్రత నియమాలపై ప్రతిజ్ఞ నిర్వహిం చారు. కార్యక్రమానికి అన్ని గ్రామాల్లో ప్రజలచే మంచి స్పందన లభించిందని చెప్పారు.కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు

## కూకట్‌పల్లి పీఎస్ పరిధిలో "అరైవ్ అలైమ రోడ్డు భద్రతా అవగాహన

- మద్యం సేవించి, మొబైల్ మాట్లాడుతూ వాహనాలను నడపడమే ప్రమాదాలకు ప్రధాన కారణం
- బాలానగర్ ఏసీపీ పి. నరేష్ రెడ్డి,కూకట్ పల్లి ట్రాఫిక్ ఏసిపి గిరి ప్రసాద్

**కూకట్ పల్లి, జనవరి 13 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ రాష్ట్ర పోలీసుల ప్రతిష్టాత్మక "అరైవ్ అలైమ రోడ్డు భద్రతా ప్రచారంలో భాగంగా మంగళవారం కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం డీసీపీ ఆదేశాల మేరకు కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీసు అధికారుల సమన్వయంతో నిర్వహి ంచారు. ఈ అవగాహన కార్యక్రమా న్ని కూకట్‌పల్లిలోని ఎన్‌కెఎన్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా బాలానగర్ ఏసీపీ పి. నరేష్ రెడ్డి, కూకట్ పల్లి ట్రాఫిక్ ఏసిపి గిరి ప్రసాద్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరుకోవడమే కుటుంబాల ఆనందా నికి మూలమని, అదే "అరైవ్ అలైమ ప్రచారం యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. అధిక శాతం రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదాల వల్లనే జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా అతి వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, తప్పు వైపు డ్రైవింగ్, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం వంటివి తీవ్రమైన ప్రమాదాలకు ప్రధాన కారణాలని అన్నారు. ఇవి అనేక కుటుంబాలకు తీరని నష్టం, బాధ కలిగిస్తున్నాయని తెలిపారు. ప్రతి రోడ్డు వినియోగదారుడు ట్రాఫిక్



నియమాలను ఖచ్చితంగా పాటిస్తే ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన స్పష్టం చేశారు. ముఖ్య రోడ్డు భద్రతా నియమాలు హెల్మెట్ /సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి, మద్యం సేవించి వాహనం నడపరాదు, అతివేగంగా వాహనం నడప కూడదు, తప్పు వైపు వాహనం నడపరాదు, వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగి ంచరాదు, ట్రాఫిక్ సిగ్నల్స్, లేన్ క్రమశిక్షణ ను పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రత పై మరింత అవగాహన పెరిగిందని అధికారులు తెలిపారు.

# నూతన సంవత్సర యాదవ క్యాలెండర్ ను ఆవిష్కరించిన

- బేరి రామచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి,జనవరి 13 (ప్రజాజ్యోతి):**

రాయదుర్గం దర్గా యాదవ సంఘం అధ్యక్షులు అప్పల కృష్ణ యాదవ్ యువజన విభాగం గోకుల్ యూత్ అధ్యక్షులు నాగపురి అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం యాదవ క్యాలెండర్ ని ఆవిష్కరించిన భేరి రామచందర్ యాదవ్ శేరీలింగంపల్లి రాయదుర్గం దర్గా యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొని కొత్త సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్.ఈ సందర్భంగా బేరి మాట్లాడుతూ... అఖిల భారత యాదవ మహాసభ సంఘం స్థాపించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా గల్లి నుండి ఢిల్లీ వరకు యాదవుల జెండా ఎగరవేశాము అని అన్నారు. ఐక్యమత్యం కోసం యాదవుల్లో సామాజిక రంగంలో రాజకీయ రంగాలలో విద్యా ఉద్యోగ రంగాలలో రాణించాలని అన్నారు.ముఖ్యంగా ప్రభుత్వాలు పాడి పరిశ్రమ మీద ఆధారపడి జీవిస్తున్న



యాదవులకు ప్రభుత్వ స్థలాలలో బోరు వేసి పశువులకు మేత అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మరీ ముఖ్యంగా ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయించి యాదవుల అభివృద్ధి కోసం పాల ఉత్పత్తి మీద ఆధారపడి జీవిస్తున్న రైతన్నలను ఆదుకోవాలని అన్నారు.ఈ రోజు పరిస్థితుల్లో పాల వ్యాపారం యాదవుల చేతిలో నుంచి వేరే వర్గాల చేతిలోకి వెళ్ళిపోతున్నాయని అన్నారు. కంపెనీలు పెట్టి యాదవుల పాల వ్యాపారాన్ని దెబ్బతీస్తున్నారు అని అన్నారు.యాదవులకు కార్పొరేట్ స్థాయిలో పాల డైరీలు కేటాయింపులు జరగాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు యాదవులు ఐక్యమత్యంతో బీసీలతో కలిసి రాబోయే రోజుల్లో రాజకీయంగా బలపడాలి అని అన్నారు ఎప్పుడైతే యాదవుల్లో రాజకీయ చైతన్య వస్తుందో అప్పుడే యాదవులకు రావాల్సిన వాటా బీసీలకు రావాల్సిన వాటా అందుతుంది అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల కోసం ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయించి వారి ఎదుగుదలకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అల్లాడి యాదయ్య యాదవ్, నాగపురి మహేష్ యాదవ్ ఉపాధ్యక్షులు, నాగపురి కృష్ణ యాదవ్ ప్రధాన జయంతి కార్యదర్శి, బండ ప్రవీణ్ యాదవ్ ప్రధాన కార్యదర్శి, గోదా సుధాకర్ యాదవ్ జాయింట్ కార్యదర్శి, దానబోయిన సాయి కిరణ్ యాదవ్ జాయింట్ కార్యదర్శి, మెట్టు ప్రవీణ్ యాదవ్ కోశాధికారి, అంతేనా రాజేష్ యాదవ్ కోశాధికారి, నాగపురి అశోక్ యాదవ్ గోకుల్ యూత్ యువసేన అధ్యక్షులు,బండ ప్రభాకర్ ప్రభాకర్ యాదవ్ అంజుమాన్ కమిటీ సభ్యులు, నాగపురి శ్యామ్ యాదవ్,సంఘం పెద్దలు, మహిళా సోదరిమణులు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మల్లారెడ్డికి కబ్జాల మీద ఉన్న సోయి అభివృద్ధి పై లేదు

- కౌన్సిలర్ల టికెట్ లు అమ్ముకోడానికే బీఆర్ఎస్ సమావేశాలు
- జోకర్, బ్రోకర్ మాటలు మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెప్తారు
- ఖబర్దార్ ఎమ్మెల్యే మల్లారెడ్డి
- శామీర్ పేట్ ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ నాయకులు

**శామీర్ పేట్, జనవరి 13,(ప్రజాజ్యోతి)**

మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి కి భూ కబ్జాల మీద ఉన్న సోయి అభివృద్ధి, సంక్షేమంపై లేదని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ ధ్వజమెత్తారు. సోమవారం మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అలియాబాద్ - మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించి డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. దీనికి దీటుగా మంగళవారం శామీర్ పేట్ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ మాట్లాడుతూ....గత కేసీఆర్ కుటుంబ పాలనలో పేదల సొత్తును దోచుకొని మూట కట్టుకున్నారని విమర్శిం చారు. మేడ్చల్లో మల్లారెడ్డి పూలమ్మిన, పాలమ్మిన అని డైలాగులు చెబుతూ, ప్రభుత్వ భూములు, దళిత, గిరిజన భూములు కబ్జా చేశాడని ఆరోపించారు. గతంలో రేవంత్‌రెడ్డిపై తొడలు గొట్టి ఇప్పుడు మనవడితో రేవంత్‌రెడ్డి కాళ్ళుమొక్కిం



చాడని, దీంతో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రయత్నం చేస్తే తరిమికొట్టామన్నారు.పదేళ్ళు అధికారంలో ఉంటూ బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను దోచుకుందని అందులో మల్లారెడ్డి మొదటి స్థానంలో ఉంటాడనీ ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి అన్నారు. మూడు చింతలపల్లిని దత్తత తీసుకున్న మాజీ సీఎం కెసిఆర్ పదేళ్ల పాటు ప్రభుత్వంలో ఉండి ఏం అభివృద్ధి చేశారని నిలదీశారు. మల్లారెడ్డికి మతిపోయి సోయి లేకుండా మాట్లాడుతున్నాడని, నీవు నీ చెంచాగాళ్లతో ప్రజలకు ఒరిగిందేమి లేద న్నారు. గతం లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడే ప్రజలకు సృజన స్రవంతి పథకం ద్వారా త్రాగునీరు సరఫరా చేశామన్నారు. మల్లారెడ్డి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడలనీ హెచ్చరించారు. మల్లారెడ్డికి దమ్ముంటే మేడ్చల్ నియోజకవర్గ ప్రజల ముందుకు వచ్చి మాట్లాడలనీ కాంగ్రెస్ ప్రభుత్వం లేకుంటే నీ జీవితమే లేదనీ పార్టీ అధ్యక్షులు తునికి రమేష్, అన్నారు. విద్యా సంస్థలకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అనుమతులు ఇచ్చిందని గుర్తు చేశారు. మేడ్చల్ ఎమ్మెల్యే గా గెలుపొందిన మల్లారెడ్డి రెండేళ్లుగా ఏసీ గదుల్లో ఉండి, ఇప్పుడు మళ్ళీ ఎన్నికలు రాగానే పార్టీ బీ-ఫాం టికెట్ లు అమ్ముకోడానికి సమావేశాలు పెడుతు న్నారని అన్నారు.



మల్లారెడ్డి ఇప్పటికైనా జోకర్, బ్రోకర్ మాటలు మాను కోవాలని తెలిపారు. ప్రజలకు అందించే సన్న బియ్యం పంపిణీ, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డులు పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం వంటి పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించిందని దోసకాయల వెంకటేష్ అన్నారు.ఎన్నికల సమయంలో మాత్రమే గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించి, వివిధ వర్గాలను ప్రభావితం చేసి రాజకీయలబ్ధి పొందెందుకు మల్లారెడ్డి తాపత్రయ పడుతున్నట్లు ఆరోపించారు. గత ఎన్నికల్లోనే మల్లారెడ్డి సొంత బామ్మర్దినే ఓడించామని గుర్తు చేశారు.ఘట్కేసర్ రైల్వే బ్రిడ్జ్ విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పనులు పూర్తి చేయడంలో విఫలమయ్యారని, ఆ వైఫల్యాన్ని ఇప్పుడు కాంగ్రెస్ పై మోపడం సిగ్గుచేటు అన్నారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో మేడ్చల్ నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీల ను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని నేతలు ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మూడుచింతలపల్లి మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గోనె మహేందర్ రెడ్డి,కంఠం కృష్ణారెడ్డి,వంగ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిటిసి అఖిలేష్ రెడ్డి, నాయకులు బాలకృష్ణ తదితరులు పాల్గొ న్నారు.

## హత్యా కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్ష

- షాబాద్ పోలీస్ స్టేషన్ సీఐ కాంతరెడ్డి

**షాబాద్ జనవరి 13 (ప్రజాజ్యోతి)**



భూ వివాద నేపథ్యంలో వ్యక్తిపై కత్తితో దాడి చేసిన హత్యా సంఘటనలో నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.3,51, 000/- జరిమానా విధిస్తూ XVIII అదనపు జిల్లా న్యాయస్థానం ఏడీజే చేవెళ్ల కోర్టు తీర్పు వెలువరించింది. షాబాద్ సీఐ కాంతరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం 09-09-2014 తేదీన ఉదయం 08:30 గంటల సమయంలో చిల్కమర్రి నర్సింహా తన వ్యవసాయ భూమి నుండి ఇంటికి వస్తుండగా, మునుపటి భూ వివాదాల కారణంగా మెక్కొండ వెంకటయ్య అతడిని అడ్డగించి హత్య చేయాలనే ఉద్దేశంతో పదునైన కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనలో నర్సింహాకు పొట్ట ఎడమ భాగంలో, ఛాతీ మరియు ఎడమ భుజంలో తీవ్ర రక్తస్రావ గాయాలు అయ్యాయి. గాయపడిన వ్యక్తిని 108 అంబులెన్స్ ద్వారా హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఘటనపై షాబాద్ పోలీసులు క్రైమ్ నెంబర్ 125/2014 కింద ఐపీసీ సెక్షన్ 307 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు అనంతరం నిందితుడు మెక్కొండ వెంకటయ్య తండ్రి మల్లయ్య, వయసు 30 సంవత్సరాలు, వృత్తి వ్యవసాయం, నివాసం బొబ్బిలిగామ గ్రామం,షాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా పై అభియోగాలు రుజువుకావడంతో, కోర్టు అతడిని దోషిగా నిర్ధారించింది. ఈ మేరకు నిందితుడికి ఐదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.3,51,000/- జరిమానా విధిస్తూ తీర్పు వెలువడిందని పోలీసులు తెలిపారు.

## మహారుద్ర సహిత సహస్రచండీ యాగం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

లోక కల్యాణం కోసమై , దేశ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీ రేణుక రాజరాజేశ్వరి పీఠం ఆధ్వర్యంలో జగన్మాత సేవలో మెల్లూరి నవీన్ శర్మ నిర్వహణలో రాగన్నగూడ మెయిన్ రోడ్ సాగర్ హైవే నందు దాదాపుగా 8ఎకరాల స్థలంలో నిర్వహించబడుతున్న మహా రుద్ర సహిత సహస్రచండీ మహాయాగానికి విచ్చేయాలని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మరియు మేడ్చల్ జిల్లా ఇంచార్జి సామ రంగారెడ్డి మరియు బి.యన్ .రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి శర్మగారు మరియు పార్టీ బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి అఖిల్ మరియు తదితరులు పాల్గొన్నారు

## శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు: చిర్రా రవీందర్ యాదవ్

**– సంస్కృతి, సంప్రదాయాలు, మమకారానికి ప్రతీక సంక్రాంతి**
**-ప్రతి కుటుంబం భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్ష**

**శేరిలింగంపల్లి,జనవరి 13 (ప్రజాజ్యోతి):**



సంక్రాంతి పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజక వర్గం ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలకు సంక్రాంతి నిదర్శనం అన్నారు. సొంత గ్రామాల పై మమకారానికి సంక్రాంతి ప్రతీక అని ఆయన పేర్కొన్నారు. భోగి మంటలు, రంగవల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలిపటాలు, పంటల పచ్చదనంతో సంక్రాంతి శోభను సంతరించుకున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిం చారు. ప్రతి ఇంటా సంతోషం వెల్లి విరవాలని ఆ భగవంతుడిని వేడుకుంటు న్నాను అన్నారు. తెలుగుదనాన్ని ప్రపంచానికి చాటే ఈ పండుగ ప్రతి ఇంట్లో ఆనందం నింపాలని ఆకాంక్షించారు. సంప్రదాయ విలువలు కాపాడుతూ ప్రజల ఒతా ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలతో పండుగ జరుపుకోవాలని శేరిలింగంపల్లి యువ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ కోరారు.

## జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి మెగా ముగ్గుల పోటీలు

**– జక్కిడి రఘువీర్ రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

సంక్రాంతి సంబరాలలో భాగంగా జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా ముగ్గుల పోటీ కార్యక్రమాలు మన్సూరాబాద్ డివిజన్ జి ఎస్ ఐ పరిధిలోని పలు కాలనీలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. చంద్రపురి కాలనీ గణేష్ నగర్ కాలనీ ఆదిత్య నగర్ ఎంతో ఆహ్లాదకరంగా, ఉత్సాహం గా, మన సాంప్రదాయాలు ఉట్టి పడేలా ఈ వేడుకను నిర్వహించినందుకు ప్రతీ కాలనీ సోదరీమణులకు, సంక్షేమ సంఘం వారికి, నిర్వాహకులకు పేరుపేరునా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతీ కాలనీలో ఆకర్షణీయంగా ముగ్గులు వేసిన మొదటి ముగ్గురు విజేతలకు నగదు బహుమతులను, పోటీలో పాల్గొన్న ప్రతీ మహిళకు కన్సలేషన్ బహుమతులు మరియు పెద్దలతో పోటీపడుతూ ఎంతో ఆసక్తిగా ముగ్గులు వేసిన చిన్నారులకు కూడా ప్రోత్సాహకంగా నగదు బహుమతులు మా ట్రస్ట్ తరఫున అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమాలలో కాలనీ సంక్షేమ సంఘం వారు, కాలనీ పెద్దలు, మహిళలు, యువత, నివాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చైనా మాంజా మహా డేంజర్

**– సంక్రాంతి వేడుకల్లో జాగ్రత్తగా ఉండాలి : ఎమ్మెల్యే మల్లారెడ్డి**
**– గాలిపటాలు పంపిణీ చేస్తున్న మల్లారెడ్డి**

**బోయిన్ పల్లి, జనవరి 13.(ప్రజా జ్యోతి):**

హైదరాబాద్ నగరంలో సంక్రాంతి పండుగ వేడుకలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో బోయినపల్లిలో రాగిరు టింకు గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ వేడుకలకు మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై భోగిమంటలు వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు గాలిపటాలు పంపిణీ చేశారు. అనంతరం కోడి పుంజుల కొట్లాటలు, గంగిరెద్దుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మల్లారెడ్డి జనంతో కలిసి వేడుకల్లో పాల్గొంటూ పండుగ ఆనందాన్ని



పంచుకున్నారు. యువతి యువకులతో కలిసి డీజే టిల్లు పాటకు తనదైన శైలిలో డాన్స్ చేసి అందరినీ ఉత్సాహపరిచారు. ఆపై స్థానిక యువతతో కలిసి గాలిపటాన్ని ఎగురవేసి జోష్ నింపారు. ఈ వేడుకల్లో పాల్గొనడానికి బోయినపల్లి, మేడ్చల్ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో యువతీ--యువకులు తరలివచ్చారు. ఎమ్మెల్యేతో సెల్ఫీలు దిగుతూ సందడి చేయడంతో ఈ ప్రాంతం జాతరను తలపించింది. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ "అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. గత



18 సంవత్సరాలుగా టింకు గౌడ్ చిన్నారులకు పతంగులు పంపిణీ చేయడం అభినందనీయం. ప్రస్తుతం చైనా మాంజాతో అనేక మంది ప్రాణాపాయస్థితిలో ఉన్నారు. చైనా మాంజా మహా డేంజర్. దీనిని నిషేధించేందుకు ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోంది. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి. పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి, వాహనాలు నెమ్మదిగా నడపాలి" అని సూచించారు.

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**– నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్**

**నందిగామ, జనవరి 13 (ప్రజాజ్యోతి)**

రంగారెడ్డి జిల్లా నందిగామ మండల కేంద్రంలో ప్రజలకు రోడ్డు భద్రత, నియమాల పై అవగాహన కార్యక్రమం స్థానిక స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ నేతృత్వంలో నిర్వహించారు.. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా మంగళవారం నిర్వహించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలు రహదారి భద్రత, సీట్ బెల్ట్లు, హెల్మెట్లు ధరించడం, సిగ్నల్స్ పాటించడం, వేగ పరిమితిని పాటించడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, ఫోన్ వాడకుండా ఉండటం, డ్రైవర్ లు సమయపాలన పాటించాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ఫోన్లను ఉప యోగించొద్దని, ఇతరులతో మాట్లాడకుండా డ్రైవింగ్ చేయాలని ఓవర్టేక్ చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దేవరాజ్, సిబ్బంది, సర్పంచ్ కొమ్ము కృష్ణ,




ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, వార్డు మెంబర్లు, ప్రవీణ్, సురేష్, బొమ్మగల నరసింహ, లత శివకుమార్, మమత సురేష్, అగ్గి ప్రసాద్, ధార సురేష్, నాయకులు ఈట గణేష్ ,జిల్లెల బాల్ రెడ్డి,కృష్ణ గౌడ్, సుమన్,చేన్నగల అశోక్, శ్రావణ్, జంగయ్య గౌడ్,అశోక్, పెంటయ్య, రహమత్ అలీ నందిగామ గ్రామస్తులు పాల్గొన్నారు.

# మొయినాబాద్ ఉప సర్పంచ్ సంగం అధ్యక్షులుగా అవిశిపేట ఆంజనేయులు గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నిక

**మొయినాబాద్ జనవరి 13( ప్రజా జ్యోతి)**

మొయినాబాద్ మండల పరిధిలోని వివిధ గ్రామాల ఉప సర్పంచ్ లు ఆ దగ్గర సమావేశం ఏర్పాటు చేసుకున్నారు, మంగళవారం ఉదయం ఉప సర్పంచు లు ఏకగ్రీవంగా చిన్న మంగళారం అవిశిపేట ఆంజనేయులు గౌడ్ ఉప సర్పంచ్ లు సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకోవడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధిలో ఉప సర్పంచుల కీలక పాత్ర పోషిస్తారని, మనమందరం కలిసి గ్రామం అభివృద్ధి పథంలో నడిపించాలి అని, గ్రామ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు, ఉప్ప సర్పంచ్ ల ఉపాధ్యక్షులుగా టీ జితేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆలూరి రవీందర్, కార్యదర్శులు గోటూరి అనిత, ఆలూరి శ్రీనివాస్, కోశాధికారి మెన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, సోమ నరేష్ యాదవ్, కుమ్మరి రాజు, సలహాదారులు, గొండ్ల నిరంజన్ గౌడ్, ఉప సర్పంచులు అంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది,

# మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలోపేతంపై గడ్డపోతారం మున్సిపాలిటీ నాయకులతో విస్తృత స్థాయి సమావేశం

**కుత్బుల్లాపూర్ జనవరి 13(ప్రజా జ్యోతి)**

మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా గడ్డపోతారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం శంభీపూర్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగింది. మాజీ మంత్రి హరీశ్ రావు ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుల, బీఆర్ఎస్ పార్టీ గడ్డపోతారం మున్సిపల్ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మరియు పటాన్ చెరువు నియోజకవర్గ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ టికెట్లు పూర్తిగా సర్వే ఆధారంగా, గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులకే



ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త పార్టీ నియమాలు, క్రమశిక్షణకు లోబడి పనిచేస్తూ బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని సూచించారు. ఇటీవల పార్టీ గుర్తు లేకుండా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని, అదే స్ఫూర్తితో కారు గుర్తుతో జరిగే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మరింత ఘనమైన ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎక్కువ మంది సర్పంచులు గెలుపొందడం పార్టీ బలాన్ని స్పష్టంగా చూపిస్తోందని ఆయన తెలిపారు. అదే క్రమంలో పార్టీ కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేసి, సమష్టిగా పనిచేస్తూ బీఆర్ఎస్ పార్టీని ఘన విజయం దిశగా నడిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిన్నారం మాజీ జడ్పీటీసీ బాల్ రెడ్డి, గడ్డపోతారం మాజీ సర్పంచ్ ప్రకాష్ చారి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.

# భారతదేశానికి అపారమైన యువశక్తి

- ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను ప్రోత్సహించాలి
- స్వామి వివేకానంద 25వ సిల్వర్ జూబ్లీ కబడ్డీ పోటీలను ప్రారంభించిన
- కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి
- జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్
- మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్

**మహేశ్వరం, జనవరి 13,(ప్రజా జ్యోతి)**

భారతదేశానికి అపారమైన యువశక్తి ఉందని కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి అన్నారు. స్వామి వివేకానంద గారి జన్మదినాన్ని పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గం, మహేశ్వరం మండలం పెండ్యాల గ్రామంలో నిర్వహించిన 25వ సిల్వర్ జూబ్లీ స్వామి వివేకానంద కబడ్డీ చాలెంజ్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశానికి అపారమైన యువశక్తి ఉందని, ఆ యువశక్తే 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించే ప్రధాన శక్తిగా మారనుందని పేర్కొన్నారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, స్వామి వివేకానంద బోధనలు యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆయన అన్నారు. మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, ముఖ్యంగా



గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను ప్రోత్సహించడంపై దృష్టి సారిస్తోంది అని అన్నారు. గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం పోటీల నిర్వహణకు కృషి చేసిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు, జాతీయ కిసాన్ మోర్చా సభ్యులు పాపయ్య గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు యాదిష్, మాజీ ఎంపీపీ కుండె వెంకటేష్, గ్రామ సర్పంచ్ జగ్గిరెడ్డి, టోర్నమెంట్ ఫౌండర్ విష్ణువర్ధన్, జిల్లా కార్యదర్శి యాదయ్య గౌడ్, సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, గిరిజన మోర్చా నాయకులు దేశ్యా నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు వనంపల్లి శ్రవణ్, ఉపేందర్, మండల ప్రజా ప్రతినిధులు మరియు వివిధ గ్రామస్తులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

# వారాతపూసంతలతో ట్రాఫిక్ అస్తవ్యస్తం శబ్ద కాలుష్యం పై చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి



**కుత్బుల్లాపూర్ జనవరి 13(ప్రజా జ్యోతి)**

వారాతపూసంత లలో ప్రతివారం వివిధ బస్తీలలో రోడ్లపై విచ్చలవిడిగా కూరగాయలు విక్రయిస్తూ రాకపోకలకు చాలా ఇబ్బంది కలిగిస్తున్నారు ఉదాహరణకు సూరారం గ్రామానికి వెళ్లే రోడ్డు, సూరారం కాలనీ రోడ్డు, సాయిబాబా నగర్, వెళ్లే రోడ్డులో, ప్రతివారం గంటలకొద్దీ, ట్రాఫిక్ జామ అవడంతో రాకపోగాలకు చాలా ఇబ్బంది కలుగుచున్నది,కావున వారిని కట్టడి చేయాలని, ట్రాఫిక్ ఇబ్బంది జరగకుండా చూడాలని మరియు యువకులు బైకులకు సైలెన్సర్ లేకుండా శబ్ద కాలుష్యంతో వాహనాలు విపరీతమైన స్పీడ్‌తో నడుపుచున్నారని ఆశబ్దం వల్ల వృద్ధులు చిన్నపిల్లలు భయపడి ఆసుపత్రుల పాలవుతున్నారని అట్టివారిని,మరియు నెంబర్లు లేని వాహనాలను, సీజ్ చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారని విజ్ఞప్తి చేయడం జరిగింది

# యువత రాజకీయంలోకి రావాలి

-కాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు యువతను గెలిపించాలి

- యెన్కెపల్లి కాంగ్రెస్ నాయకులు అల్లం హరీష్ గౌడ్



**మొయినాబాద్: జనవరి 13 (ప్రజా జ్యోతి)**

కాబోయే మున్సిపల్ ఎన్నికలలో యువతకు అవకాశం కల్పించాలని, మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధి లోని యెన్కెపల్లి వార్డు కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు అల్లం హరీష్ గౌడ్ తెలిపారు, మంగళ వారం ఉదయం ఆయన ప్రజాజ్యోతి ప్రతినిధితో మాట్లాడుతూ యువత రాజకీయం లోకి రావాలి, యువత తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చు, అని సమాజాన్ని పట్టి పిడుస్తున్న అవినీతి అక్రమాలపై కదం తొక్కలి అన్నారు, రాజకీయంలో యువత ప్రబల్యం పెరుగుతే కచ్చితంగా గ్రామం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు,యెన్కెపల్లి మున్సిపల్ గ్రామస్తులు యువతకు అవకాశం ఇచ్చి గెలిపించాలని, అల్లం హరీష్ గౌడ్ కోరారు,

# మౌలిక సదుపాయాలు కల్పనకు ఎల్లప్పుడూ కృషి

-ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్




**కూకట్ పల్లి, జనవరి 13 (ప్రజా జ్యోతి) :**

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పాపమ్మ బస్తి కాలనీలోని రోడ్లు, డ్రైనేజ్, స్ట్రీట్ లైట్స్ కు సంబందించిన సమస్యల గురించి కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ని కలిసి వినతి పత్రాన్ని అందించి సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ సమస్యలను శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఎ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గోపాల్, సత్తయ్య, మంజుల, కుమ్మరి వెంకటమ్మ, శిరీష, శ్రీనివాస్, సుదర్శన్ రెడ్డి, అప్పలకొండ,రామకృష్ణ,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## 18న మేడారంలో కేబినెట్ భేటీ

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 18న ములుగు జిల్లా మేడారంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. రాజధాని వెలుపల కేబినెట్ భేటీ జరపాలని నిర్ణయించడం ఇటీవల ఇదే ప్రథమం. అయితే సిఎం షెడ్యూల్ కారణంగా అక్కడ నిర్వహించేందుకు నిర్ణయించినట్లు సమాచారం. దీనిపై అధికారికంగా సమాచారం తెలియాల్సి ఉంది. 'సమ్మక్క సారలమ్మ మేడారం మహాజాతర' ఈ నెల 28న ప్రారంభం కానుండడంతో.. సంప్రదాయానికి భిన్నంగా ఈసారి మేడారంలో క్యాబినెట్ భేటీ నిర్వహించనున్నట్లు సమాచారం. 18న ఉదయం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపనలు చేస్తారు. అక్కడే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొంటారు. అనంతరం సీపీఐ వంద సంవత్సరాల వేడుకకు హాజరవుతారు. అదే రోజు సాయంత్రానికి ముఖ్యమంత్రి సహా మంత్రివర్గం మేడారం చేరుకుంటుంది. 5 గంటల తర్వాత క్యాబినెట్ సమావేశమయ్యే అవకాశాలున్నాయి. 19న ఉదయం అమ్మవార్ల నూతన ప్రాంగణ ప్రారంభోత్సవం, దర్శనం అనంతరం ముఖ్యమంత్రి హైదరాబాద్‌కు తిరుగు పయనమవుతారు. అదే రోజు రాత్రి దావోస్‌కు వెళ్తారు. 18న మేడారంలో నిర్వహించాలని యోచిస్తున్న మంత్రివర్గ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. ముఖ్యంగా త్వరలో పురపాలక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో పట్టణాభివృద్ధి పథకాలపై చర్చించే అవకాశముంది. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలపైనా క్యాబినెట్ భేటీలో నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టనుండడంతో.. అందుకు అనుగుణంగా శాఖల వారీగా రాష్ట్ర బడ్జెట్ రూపకల్పనపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిసింది. రైతుభరోసా నిధుల విడుదల, హ్యామ్ రోడ్లు, తదితర అంశాలపైనా నిర్ణయాలు తీసుకునే అవకాశముంది.

## సమ్మక్క జాతరకు రానున్న సిఎం రేవంత్

**మేడారం జాతర రూట్‌లో మరమ్మత్తులు**

**జనవరి 13 (ప్రజా జ్యోతి):**

సమ్మక్క- సారలమ్మలను దర్శించుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చే కొత్త దారికి అధికారులు మరమ్మతు పనులు చేపట్టారు. సీఎం నేరుగా హెలిప్యాడ్ నుంచి కాన్వాయ్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్ మీదుగా దేవస్థానం ముందు ప్రధాన ద్వారం వద్దకు వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. గతంలో సీఎం వచ్చే దారికి భక్తుల క్యూలైన్‌గా మార్చేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు. దీంతో సీఎం రాకతో భక్తుల దర్శనాలు నిలిపివేసి వారు వేచి ఉండాల్సిన అవసరం లేకుండా కొత్త దారిని ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే మహాజాతరకు మేడారం వచ్చే భక్తుల సౌకర్యాల్లో భాగంగా స్నాన ఘట్టాలకు అధికారులు పెయింటింగ్ పనులు ప్రారంభించారు. మెట్లు శుభ్రంగా ఉండే విధంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. సమ్మక్క- సారలమ్మలను దర్శించుకోవ దానికి తరలివచ్చే భక్తులకు అధికారులు ఉచితంగా తాగు నీరు సరఫరా చేస్తున్నారు. ఈ క్రమంలో పలు ప్రాంతాల్లో ట్రాక్టర్ ద్వారా ట్యాంకులు ఏర్పాటు చేసి అందజేస్తున్నారు.

## వీధి కుక్కల నియంత్రణకు వెంటనే చర్యలు తీసుకోవాలి

**- ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని సహారా ఎస్టేట్స్ కాలనీలిమరియు లెక్చరర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని వీరన్నగుట్ట కాలనీ నివాసుల కోరిక మేరకు అట్టి కాలనీలలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఇటీవల వీధి కుక్కలతో కాలనీలలో చిన్నారిని తీవ్రంగా కరచిన నేపథ్యంలో దానికి సంబంధించిన వెటర్నరీ అధికారులను అట్టి సమావేశానికి పిలవడం జరిగింది. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, రాబోయే పదిహేను రోజుల్లో సహారా మరియు వీరన్నగుట్ట పరిసర ప్రాంతాల్లో రోడ్ల మీద తిరిగే విధి కుక్కలను పట్టుకొని సంతాన ఉత్పత్తి కాకుండా చేయాలని ఆదేశించారు. అలాగే కాలనీ వాసులను ఇంట్లో మిగిలిన ఆహారం తదితర వస్తువులు తమ తమ కాలనీల నందు ఎక్కడపడితే అక్కడ పడేయకుండా చెత్త బండిలో వేయాలని అన్నారు ప్రస్తుతం ఫతుళ్ళగూడ జంతు కేంద్రం నందు దాదాపు



650 కుక్కలకు ప్రతిరోజు భోజనం పెడుతూ సంరక్షణ చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే ఆపరేషన్ చేసిన కుక్కలను దూర అడవుల్లో వదలాలని అధికారులను కోరడం జరిగింది. అనంతరం ఎల్.బి.నగర్ వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జంతు సంరక్షణ చట్టం ప్రకారం ఎక్కడ కుక్కలను పట్టుకుంటామో మళ్ళీ తిరిగి ఆపరేషన్ చేసి అక్కడే వదలాలని చట్టం ఉందని అన్నారు. దూర ప్రాంతాల్లో వదిలే హక్కు లేదని అన్నారు. అలాగే వెటర్నరీ సిబ్బందిని పెంచి కుక్కలను పట్టుకొని వాటికి రేబీస్ రాకుండా ఇంజెక్షన్ చేస్తామని తెలిపారు. అలాగే రాబోయే రోజుల్లో కుక్కకాటు బారిన ఏ ఒక్కరు పడకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. దానికి కాలనీ



వాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, హయత్ నగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, సీనియర్ మహిళా నాయకురాలు సింగిరెడ్డి మల్లీశ్వరి రెడ్డి, కోసనం ధనలక్ష్మి, సీనియర్ నాయకులు రుద్ర యాదగిరి, విజయ్ భాస్కర్ రెడ్డి, చంద్రారెడ్డి, అనిల్ కుమార్, కెకెఎల్ గౌడ్, వెంకన్న, పారంద నర్సింగ్, సురేష్, కాలనీవాసులు జానీ, పార్థ సారథి, ప్రభాకర్, ఓబి సింగ్, నాగభూషణం, సుదర్శన్ రెడ్డి, నర్సింహాయాదవ్, శ్రీనివాస్, ఎల్లస్వామి, రవి, కృష్ణ, సత్తయ్య, వెంకట్ రావు మరియు పలు సర్కిల్ల వెటర్నరీ అధికారులు రవిచంద్ర, యాదగిరి, అగ్నివేశ్ మరియు చుట్టుపక్కల కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బోయినపల్లిలోనే కొత్త సర్కిల్ కార్యాలయం ఏర్పాటు చేయాలి

**- జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్**

**బోయిన్ పల్లి, జనవరి 13 (ప్రజా జ్యోతి):**

ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ పరిధిలో కొత్తగా ఏర్పాటు చేసిన బోయినపల్లి సర్కిల్ కార్యాలయాన్ని బోయినపల్లి వార్డ్ కార్యాలయం లోనే ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ డిమాండ్ చేశారు.ఇటీవల ప్రభుత్వము జిహెచ్ఎంసి డివిజన్ల పునర్విభజనలో భాగంగా కొత్తగా బోయినపల్లి సర్కిల్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సర్కిల్ కార్యాలయం బోయినపల్లిలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ మల్కాజ్ గిరి జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ఐఏఎస్ కు కార్పొరేటర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హ్యాట్రిక్ కార్పొరేటర్ అయిన ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ, బోయినపల్లి సర్కిల్ కార్యాలయం స్థానికంగా ఏర్పాటు చేస్తే ప్రజలకు సౌకర్యంగా




ఉండటంతో పాటు పాలనా వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం వేగవంతం కావాలంటే కార్యాలయం బోయినపల్లిలోనే ఉండాలని స్పష్టం చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్ ఐఏఎస్ ఈ అంశంపై సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల తుదిజాబితా ప్రకటన


**మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 52,43,023 మంది ఓటర్లు**

**26,80,014 మంది మహిళా ఓటర్లతో వారిదే అగ్రస్థానం**

**నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు**

**జనవరి 13 (ప్రజా జ్యోతి):**

తెలంగాణలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం తుది ఓటర్ల జాబితాను ప్రకటించింది. ఎన్నికలు జరగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 52,43,023 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించింది. వీరిలో 25,62,369 మంది పురుష ఓటర్లు కాగా.. 26,80,014 మంది మహిళా ఓటర్లు, 640 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. పట్టణ స్థానిక సంస్థల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉండటం గమనార్హం. నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు ఉండగా.. కొత్తగూడెం కార్పొరేషన్‌లో అత్యల్పంగా 1,34,775 మంది ఓటర్లు ఉన్నారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీలో అత్యధికంగా 1,43,655 మంది ఓటర్లు ఉండగా.. అమరచింత మున్సిపాలిటీలో అత్యల్పంగా 9,147 మంది ఓటర్లు ఉన్నారు. రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కోసం పురపాలకశాఖ కసరత్తు ముమ్మరం చేసింది. రిజర్వేషన్లు ఖరారైన తర్వాత నోటిఫికేషన్ విడుదల




కానుంది. జనాభా ప్రాతిపదికన వార్డులు, డివిజన్లు, ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. మొత్తం ఎన్నికల పర్వంలో రిజర్వేషన్ల ప్రక్రియ అత్యంత కీలకం కావడంతో అధికారులు దీనిని సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో గడువు ముగిసిన 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్ల ఎన్నికలకు రంగం సిద్ధమైన సంగతి తెలిసిందే.